# క్రీడలే లక్ష్యం క్రీడాకారులే భవిష్యత్.

ఉదయం న్యూస్ వనపర్తి



సీఎం కప్-2 క్రీడా జ్యోతి చేతబట్టి క్రీడాకారులతో కలిసి ఉత్సాహంగా పరుగెత్తిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు.క్రీడలే లక్ష్యం-క్రీడాకారులే భవిష్యత్ వనపర్తిలో సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీకి ఘన ఆరంభం.క్రీడలతోనే దేశ గౌరవం సీఎం కప్ ద్వారా ప్రతిభకు రెక్కలు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.2032 నాటికి వనపర్తి నుంచే అంతర్జాతీయ విజేతలు రావాలి స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేన రెడ్డి. గ్రామ స్థాయి నుంచే జాతీయ స్థాయి క్రీడాకారుల తయారీ సీఎం కప్ లక్ష్యం కలెక్టర్ ఆదర్శ్ సురభి. క్రీడలు ఉద్యోగాలకే కాదు జీవితానికి కావాల్సిన నైపుణ్యాలు నేర్పుతాయి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి.

రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 17 నుండి ప్రారంభం కానున్న ముఖ్యమంత్రి కప్ రెండవ ఎడిషన్ క్రీడలకు సంబంధించి శుక్రవారం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో క్రీడా జ్యోతి ర్యాలీ ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి గార్లు హాజరై క్రీడా జ్యోతిని వెలిగించి, ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం నుండి కొత్త బస్టాండ్ మీదుగా జరిగిన ర్యాలీని ప్రారంభించారు.

క్రీడాకారులతో కలిసి క్రీడా జ్యోతి పట్టుకొని ఉల్లాసంగా పరుగెత్తుతూ క్రీడాకారులను ఉత్తేజపరిచారు.పట్టుదలే విజయం భయమే ఓటమి ఎమ్మెల్యే సందేశం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలోని క్రీడాకారులకు అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రతిభావంతులను జాతీయ స్థాయిలో రాణించేలా సహకారం అందిస్తామని తెలిపారు.

పులిఉజింక ఉదాహరణతో పట్టుదల ఉన్నవారే విజేతలు అవుతారని వివరించి, క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా పోటీ పడాలని ఉద్బోధించారు. వనపర్తికి క్రీడాపర్తి అనే పేరు ఉందని, జిల్లా నుండి ఎంతో మంది జాతీయ స్థాయిలో రాణించారని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇదే మైదానంలో ఫుట్‌బాల్ ఆడిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇక్కడ ఆడుతున్న క్రీడాకారులు స్ఫూర్తి పొందాలని సూచించారు. సర్వే నెం.55లో 25 ఎకరాల్లో స్పోర్ట్స్ స్కూల్, హాకీ గ్రీన్ టార్ఫెట్, స్విమ్మింగ్ పూల్, క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

వనపర్తి నుంచే అంతర్జాతీయ క్రీడా విజయం శివసేన రెడ్డి.రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ.. 2032 నాటికి భారతదేశానికి వచ్చే గోల్డ్ కప్‌లలో ఒకటి వనపర్తి జిల్లా నుండి రావాలని ఆకాంక్షించారు.

గెలుపుఉఓటముల మధ్య తేడా చాలా స్వల్పమని, ఆ తేడాను అధిగమించినవారే విజేతలని అన్నారు. గ్రామ స్థాయి నుంచే ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్‌ను గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో క్రీడలకు రూ.840 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

గ్రామీణ క్రీడాకారులకు బంగారు అవకాశం కలెక్టర్ ఆదర్శ్ సురభి.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్‌ను గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్నామని తెలిపారు.

గత సీఎం కప్‌లో వనపర్తి జిల్లా రన్నర్‌గా నిలిచిందని, ఈసారి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు.

పట్టణంలో ఏర్పాటు చేసిన బాడ్మింటన్ కోర్టు, జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.క్రీడలు జీవితాన్ని గెలిపిస్తాయి జిల్లా ఎస్పీ సునీత రెడ్డిజిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. తరగతి గదుల్లో నేర్చుకునే పాఠాలు ఉద్యోగాలు ఇస్తే, క్రీడా మైదానంలో నేర్చుకునే అంశాలు జీవితానికి కావాల్సిన నైపుణ్యాలు అందిస్తాయని అన్నారు. ఓటమి కూడా ఆటలో భాగమేనని, దానినుంచి గుణపాఠాలు నేర్చుకొని విజయం సాధించాలని క్రీడాకారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ కుమార్ రెడ్డి, డీఈఓ అబ్దుల్ ఘని, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కుమార్, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన అఖిలభార రజక సంఘంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక.

ఉదయం న్యూస్ శిరివెళ్ల



స్థానిక ఎంపీ కార్యాలయంలో అఖిలభారత రజక సంఘం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక ఎంపీ గారిని కలిసి వారి యొక్క సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తానని త్వరలో సమావేశాన్ని నిర్వహించండి నేను కూడా పాల్గొంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం తో పాటు నాగరాజు, సుబ్బరాయుడు, నాగేష్ , సుమంతు, సునీల్, తదితర రజక సోదరులుపాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఎంపిడిఓ కి వినతి.


(అరకులోయ ఉదయం న్యూస్,,)



, మారుమూల ప్రాంతమైన శిరగం పంచాయతీ పరిధిలోని నడిమి వలస గ్రామ సమీపంలో ఉన్న వాగు కల్వర్టు నిర్మాణానికి ఎన్నో ఏళ్లుగా నోచుకోలేదు.దాంతో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని శుక్రవారం పంచాయతీ నాయకులు, మాజీ సర్పంచ్ కొర్ర బుద్దు, పీసా కమిటీ అధ్యక్షుడు పాంగి మిన్ను, టీడీపీ పంచాయతీ అధ్యక్షుడు పూజారి మాణిక్యం,జన్ని సోములు,కిల్లో రామ్మూర్తి, బురిడీ సుబ్బారావు అరకులోయ మండల అభివృద్ధి అధికారి లోవరాజు కు వినతి పత్రం అందజేశారు.ఎన్నో ఏళ్లుగా ఈ వాగు కల్వర్టు నిర్మాణానికి నోచుకోక పంచాయతీ ప్రజలు అవస్థలు పడుతున్నారని నిత్యం ఈ మార్గం లోనే శిరగం పంచాయతీ కేంద్రం తో పాటు,లంతం పాడు,దిబ్బ వలస,తెంగడ వలస,వర్ర,బుడియ వలస,వర్ర తోక వలస,బందపని వలస, గ్రామాల గిరిజన ప్రజలు సచివాలయం అధికారులు రాకపోకలు సాగిస్తున్నారు.కల్వర్టు నిర్మాణం లేక గర్భిణీ స్త్రీలు ,రోగులు,అత్యవసర వాహనాలు , ద్విచక్ర సైతం వెళ్లలేని దుస్థితి నెలకొందని ఆయన దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## "ఫాతిమా షేకు జయంతి సందర్భంగా ఘన నివాళులు

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ




భారతదేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు "ఫాతిమా షేకు జయంతి సందర్భంగా ఘన నివాళులు ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ- నివాళి ప్రకటన: చదువు అన్నది అందని ద్రాక్షగా ఉన్న రోజుల్లో, కటిక పేదరికం మరియు సామాజిక వివక్షను ఎదిరించి, అణగారిన వర్గాల మరియు ముస్లిం బాలికల విద్యా వికాసం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధీరవనిత ఫాతిమా షేక్ గారి జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ హృదయపూర్వక నివాళులు అర్పిస్తోంది.ఆమె అజరామరమైన సేవలు - మనందరికీ మార్గదర్శనం: త్యాగానికి ప్రతిరూపం: మహాత్మా జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే దంపతులు సమాజం నుండి వెలివేతకు గురై నిలువనీడ లేని సమయంలో, వారికి తన ఇంట్లోనే ఆశ్రయం కల్పించి, భారతదేశపు తొలి బాలికల పాఠశాల నిర్వహణకు వెన్నంటి నిలిచిన గొప్ప త్యాగమూర్తి ఫాతిమా షేక్. విద్యా విప్లవకారిణి: మతపరమైన, సామాజికపరమైన ఆంక్షలను ధిక్కరించి, ముస్లిం సమాజంలో విద్యా చైతన్యం తేవడానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయం. ఆధునిక భారతదేశంలో ముస్లిం మహిళా విద్యకు ఆమె అసలైన పునాది.

లి సమసమాజ స్థాపన: కుల, మత వివక్ష లేని సమాజం కోసం సావిత్రిబాయి పూలేతో కలిసి ఆమె నడిచిన ప్రతి అడుగు నేటికీ మనకు స్ఫూర్తిదాయకం. నేడు ముస్లిం మహిళలు విద్యా, రాజకీయ, సామాజిక రంగాల్లో రాణిస్తున్నారంటే, ఆనాడు ఫాతిమా షేక్ గారు చూపిన తెగింపే ప్రధాన కారణం.

మా ప్రతిజ్ఞ:అజ్ఞానపు చీకట్లను విద్యా దీపంతో పారద్రోలిన ఫాతిమా షేక్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం. ఆమె జయంతి సందర్భంగా ఆమెను స్మరించుకుంటూ, ప్రతి విద్యార్థికి విద్యా హక్కు అందేలా, సమాజంలో సమానత్వం వెల్లివిరిసేలా ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము.

జోహార్ ఫాతిమా షేక్!

అమర్ రహే ఫాతిమా షేక్!

ఇట్లు,

ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష (షేక్ హుస్సేన్ వలి).

## ఎన్టీఆర్ కాలనీ కి రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి

కాలనిలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట, ఉదయం న్యూస్, జనవరి 09 :



నరసరావుపేట మండలం ఉప్పలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో రూ.85 లక్షల నిధులతో నిర్మించిన తారు రోడ్డు ప్రారంభోత్స వానికి సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.గడిచిన ఐదేళ్లలో పేద ప్రజలకు సొంతింటి కల నెరవేరుస్తామని హామీలు ఇచ్చిన అప్పటి ప్రభుత్వం కేవలం సెంట్ స్థలం ఇచ్చి బాధ్యత వదిలేసిందని విమర్శించారు. ఆయా కాలనీల్లో రోడ్లు, విద్యుత్తు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు.ఉమ్మడి కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్తు వంటి అవసరమైన సదుపాయాలు,, చిన్నారుల కొరకు అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, కాలనీ ప్రజల ఆరోగ్యం సంరక్షణ కొరకు గ్రామీణ ఆరోగ్య కేంద్రం, కాలనిలో అంతర్గత మట్టి రోడ్లను సీసీ రోడ్లు గా అభివృద్ధి చేయడం వంటి సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద్ బాబు తెలిపారు.

# ఉన్నత విద్యతోపాటు క్రీడలపై దృష్టి సారించాలి.ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి.

ఉదయం న్యూస్ వనపర్తి.



క్రీడలపర్తి వనపర్తికి జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావాలి.సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేన రెడ్డి .జనవరి, 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న సి.యం. కప్ 2వ ఎడిషన్ క్రీడలకు సంబంధించి శుక్రవారం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం లో స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ క్రీడా జ్యోతిని వెలిగించి కొత్త బస్టాండ్ మీదుగా జరిగే ర్యాలీ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతులతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించే విధంగా సహకారం అందిస్తామని అన్నారు.క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చేందుకు పులి, జింక గురించి వివరించారు. జింక కంటే పులి తక్కువ వేగంతో పరిగెడుతుందని కానీ జింకను ఎలాగైనా పట్టుకోవాలనే పట్టుదలతో ఉంటుందని అదే జింక ఎక్కడ నేను దొరికిపోతానో అనే భయంతో పరిగెడుతూ పులికి దొరికిపోతుందన్నారు.క్రీడాకారులు సైతం గెలవాలి అనే ఏకైక సంకల్పంతో పోటీ పడాలని ఉద్బోధించారు.విద్యార్థులు ఇతరత్రా వ్యాపకాల మీద కాకుండా చదువు, క్రీడల పై మాత్రమే దృష్టి పెట్టాలని సూచించారు.వనపర్తి జిల్లాకు క్రీడాపర్తి అని సైతం పేరుందని, వనపర్తి జిల్లా నుండి ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించారని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదువుకొని, ఇదే మైదానంలో ఫుట్ బాల్ ఆడారని ఇదే మైదానంలో ఆడుతున్న క్రీడాకారులు స్ఫూర్తిని పొందాలని సూచించారు.వనపర్తి జిల్లాలో క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. సర్వే నెంబర్ 55 లో 25 ఎకరాల స్థలంలో స్పోర్ట్స్ స్కూల్ కు కేటాయించడం జరిగిందని, హాకీ గ్రీన్ టార్ఫెట్, స్విమ్మింగ్ పూల్, క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.2032 లో భారత దేశానికి వచ్చే గోల్డ్ కప్ లలో ఒకటి వనపర్తి జిల్లా నుండి కొట్టి ఉండాలని .. వనపర్తి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.గ్రామస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను వెలికి తీసి అకాడమీలో చేర్పించి నైపుణ్య శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయిలో రాణించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో ఒక క్రీడా మైదానం ఏర్పాటు చేసి అవసరమైన క్రీడా సామాగ్రి అందుబాటులో ఉంచే విధంగా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు క్రీడలకు రాష్ట్రంలో 840 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోవనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ కుమార్ రెడ్డి, డి.ఈ.ఓ అబ్దుల్ ఘని, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, డీఎస్పీ వెంకటేశ్వర రావు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ పొలమోని కుమార్, పిడి లు, పి. ఈ టి లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గోపవరం మండలంలో రెండు కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా..!!

సంక్రాతి బారి బోనాంజ !! సుమారు రెండు కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా...!!



బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేల్ పట్టణంలో అంతర్భాగమైన గోపవరం మండలం లో రెండు కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా గురైంది ఈ విషయం రెవెన్యూ అధికారులకు తెలిసిన ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా......

మామిడి మొక్కలు నాటి డ్రిప్పు ఇరిగేషన్ సైతం ఏర్పాటు చేసిన వైనం..కూటమి ప్రభుత్వంలోను చక్రం తిప్పుతున్న వైస్సార్ సిపినాయకురాలు.....బద్వేలు డివిజనల్ రెవిన్యూ ఆఫీస్ లో సాధారణ మహిళ ఉద్యోగిగా ఉన్న మహిళ కనుసన్నలో నేనా అంటే అవును అంటూన్న స్థానిక అదికారపార్టీ నేతలు గోపవరం మండలం గోపవరం రెవిన్యూ గ్రామ పొలంలో సర్వేనెంబర్:ు 1649/ 1బి, 2 ఏ ,2బి, 2సి సర్వే నంబర్లు ఉన్న ప్రభుత్వ భూమి..సుమారు 1 ఎకరాల 80 సెంట్ల భూమిని కబ్జా చేసి మామిడి మొక్కలు నాటిన వైస్సార్సీపీ పార్టీ నాయకురాలు.రాత్రికి రాత్రి రూమును నిర్మాణం చెసిన వైనం..వైస్సార్ పార్టీ సర్పంచ్ కబ్జా కు అండగా నిలుస్తున్నది ఎవరూ......బద్వేల్ రెవిన్యూడివిజన్ కార్యలయం లో విధులు నిర్వహిస్తున ఉద్యోగిణి సర్పంచ్ కు సొంత కోడలా వరసకు కోడలా .అదికారపార్టి నాయకులు గ్రామస్థుల నుంచి ఫిర్యాదులు అందినా పట్టించుకోని రెవిన్యూ అధికారులు తమ పట్టా భూమి తో పాటు ప్రక్కన ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమి కూడా కజ్జా చేసేశారు.

# ప్రజలు తడి చెత్త..పొడి చెత్త వేరు చేయండి.

నంద్యాల జనవరి 9:- ఉదయం న్యూస్ ప్రతినిధి




నంద్యాల పట్టణంలో మున్సిపల్ అధికారులు తడి చెత్త,పొడి చెత్త వేరు చేయాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.నంద్యాల మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఆదేశాల మేరకు మెప్మా సి.ఎం.ఎం.భాస్కర్ రెడ్డి,శానిటరీ అధికారి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో వార్డుల్లో ర్యాలీ చేస్తూ మైక్ ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా వారు చింత అరుగు,నడిగడ్డ ప్రాంతాల్లో ప్రతి సందులో మైక్ ద్వారా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు.ప్రజలు ప్రతి ఒక్కరు వారి ఇంత తడి చెత్త,పొడి చెత్త వేరు గా చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు.ఇళ్లలో ఉన్నవారు,వ్యాపారస్తులు,దుకాణం యజమానులు మీ వద్ద ఉన్న చెత్తను కాల్వల్లో వేయొద్దని అన్నారు.కొందరు చెత్తను కాల్వల్లో వేయడం వల్ల మురుగునీటి ప్రవాహం జరగక దోమలు వ్యాప్తి చెందుతున్నాయన్నారు.మరి కొందరు చెత్తను రోడ్లపై,ఎక్కడ పడితే అక్కడ వేస్తున్నారని,చెత్తను మున్సిపల్ సిబ్బందికి గాని,పరిసరాల్లో ఉన్న డస్ట్ బిన్నుల్లో వేసి సహకరించాలని కోరారు.నంద్యాల లో క్లీన్,అండ్ గ్రీన్ కు ప్రతిఒక్కరు సహకరించాలన్నారు.చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే దోమలు,పందులు ,ఈగలు వాలి అంటురోగాలకు గురవుతారని ,మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందన్నారు.చెత్తను కాల్వల్లో వేయమని ప్రతిజ్ఞ చేయించారు.ప్రతి ఇంటి ముందర తడి,పొడి చెత్త కు సంబంధించిన స్టిక్కర్లను అతికించారు.ఈ కార్యక్రమంలో మెప్మా ,వార్డ్ సెక్రటరీ,ఆశా,ఏ. ఎన్.ఏం లు,వార్డ్ నాయకులు పాల్గొన్నారు.

